పత్రికాప్రకటన కాకినాడ, 26.11.2018

ఉపాధి హామీ పనులు నిర్వహించిన కూలీలకు జాప్యం లేకుండా వేతనాల చెల్లింపులు జరపాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా అధికారులను ఆదేశించారు.

సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా జిల్లా, డివిజన్, మండల అధికారులు, బ్యాంకర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గత వారం ప్రాధాన్యతాంశాల సాధన ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం క్రింద ఏజెన్సీ, మెట్ట మండలాల్లో 100 పనిదినాలు కల్పించిన కుటుంబాల సంఖ్యను పెంచాలని, నిర్వహించిన పనులకు వేతనాల చెల్లింపులో జాప్యాన్ని నివారించాలని ఆదేశించారు. కూలీల వేతన అకౌంట్లు నిద్రాణంగా ఉన్నందు కొన్ని చోట్ల చెల్లింపులు వెనుకకు బౌన్స్ అవుతున్నాయని, అకౌంట్లన్నినీ ఆపరేషన్‌లోకి తేవాలని సూచించారు. ఏజెన్సీ మండలాల్లో పెండింగ్ వేతనాలను తపాలా, బ్యాంకు అధికారుల సమన్వయంతో సత్వరం క్లియర్ చేయాలని ఆదేశించారు. అలాగే కూలీలందరి బ్యాంకు అకౌంట్లు, జాబ్ కార్డులను ఆధార్ నెంబరుతో సీడింగ్ చేయించాలని ఏపిఓలను ఆదేశించారు. వివిధ మండలాల్లో ఇంకా మొదలుకాని పంటకుంటలు, సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ కేంద్రాలు, సోక్‌పిట్ యూనిట్ల పనులను సత్వరం ప్రారంభించాలన్నారు. పేదరికం పై గెలుపు కార్యక్రమం క్రింద సంక్షేమ కార్పొరేషన్‌ల లబ్దిదారులకు రుణాల పంపిణిలో బ్యాంకులు నిర్లిప్త ధోరణితో తాత్సారం చేయడం పట్ల జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే రామచంద్రపురం, పిఠాపురం మున్సిపాలిటీలలో అర్బన్ హౌసింగ్ లబ్దిదారులకు మున్సిపల్ కమీషనర్లు గృహాల కేటాయింపు ప్రక్రియ చేపట్టక పోవడం పై ఆగ్రహం వ్యక్తం చేసి, సోమవారం రాత్రి లాటరీ ద్వారా లబ్దిదారులకు అలాట్‌మెంట్‌లు జారీ చేయాలని ఆదేశించారు. పూర్తయిన గృహ సముదాయాలలకు రోడ్లు, డ్రయిన్‌లు, త్రాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని టిడ్‌కో అధికారులను ఆదేశించారు. ప్రోజెక్టల సమీక్షలో బారత్ మాల బీచ్ రోడ్ భూసేకరణ, ఎన్‌హెచ్-214 రహదారి 3, 4 ప్యాకేజిల పనుల పురోగతి, కోటిపల్లి రైల్వే లైన్‌ల వంతనల పనులను ముమ్మరం చేయాలని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన చేనేత కుటుంబాల సర్వే ప్రక్రియను సత్వరం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో గత వారం రెండు మాతా మరణాలు, ఒక శిశు మరణం సంభవించడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తూ, వీటికి కారణాలను విశ్లేషించి పర్యవేక్షణ, సంసిద్దతా లోపాలు పునరావృతం కాకుండా అరికట్టాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, వివిధ శాఖల జిల్లా, డివిజన్, మండల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)